





## గో రక్షణ చట్టం అమలు చేయటంలో ప్రభుత్వం విఫలం



# అన్నదాతకు ఊరట



మెదక్ ,మే 3 ఈయేడాది పంట రుణ పరిమితిని ప్రభుత్వం పెంచింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర స్థాయి టెక్నికల్ కమిటీ (ఎస్ఎల్‌టీసీ) సిఫార్సుల మేరకు ఈ పెంపు ఉంటుంది. ప్రధానంగా రైతులకు ఏటా సాగులో పెట్టుబడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రుణ పరిమితి పెంపు ద్వారా అన్నదాతకు బ్యాంకు లభించే రుణం పెరగనుంది. జిల్లాలో ఈయేడాది సుమారు 4.5 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. జిల్లాలో 2,48,550 మంది రైతులు ఉన్నారు. ఇందులో 2.5 ఎకరాల్లోపు 1,79,826 మంది రైతులు, 2.5 నుంచి 5 ఎకరాల్లో 52,692 మంది రైతులు, 5 ఎకరాల పైన 16,032 మంది రైతులున్నారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 4,50,169 ఎకరాల్లో వివిధ పంటలు సాగు అవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో ప్రధానంగా వరి 3,50,642 ఎకరాలు, మొక్కజొన్న 32 వేల ఎకరాలు, కందులు 1,500 ఎకరాలు, పత్తి 18 వేల ఎకరాలు, చెరుకు 500 ఎకరాలు, పసుపు 8,500 ఎకరాలు, మిరప 500 ఎకరాలు, మామిడి 38,277 ఎకరాలు, వివిధ కూరగాయలు 400 ఎకరాలు, ఆయిల్ ఫామ్ 3,750 ఎకరాల్లో సాగు అవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

# రుచి వెనక రోగం..

## పట్టించుకోని యంత్రాంగం!

### నర్సాపూర్‌లో వీధి వ్యాపారుల ఇష్టారాజ్యం !



**నర్సాపూర్, మే 03 (ప్రజాజ్యోతి)** చూడగానే ఊరించే రంగులు.. నోరూరించే రుచులు.. కానీ ఆ రుచి వెనుక రోగాల ముప్పు పొంచి ఉందన్న నిజాన్ని నర్సాపూర్ పట్టణ ప్రజలు విస్మరిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్ పరిసరాల్లో వెలుస్తున్న చిరు వ్యాపార కేంద్రాల్లో పారిశుధ్యం పడకేసింది. నిబంధనలు పాటించాల్సిన వ్యాపారులు కాసుల వేటలో పడి...

## మండలంలో పక్కదారి పడుతున్న భారత్ గ్యాస్

- సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యంతోనే భారత్ గ్యాస్ బ్లాక్ మార్కెట్లు
- కొండాపూర్ గ్రామానికి భారత్ గ్యాస్ బందే



# గో రక్షణ చట్టం అమలు చేయటంలో ప్రభుత్వం విఫలం

- గోవులను కాపాడడంలో హిందూ సంఘాల కార్యకర్తల కృషి అభినందనీయం
- గోరక్షకుల పోరాటంలో అండగా నిలబడండి
- అఖిల భారత గోసేవ ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణ గురుస్వామి
- గోవు విశ్వ మాత మన అందరి తల్లి
- గోవుల ఉనికిని కాపాడుకోవటం హిందువుల ప్రథమ కర్తవ్యం
- ప్రతి ఇంటిలో ఆవును పోషించాలి - జ్యోతిర్వాస్తు విద్యాపీఠం మహేశ్వర సిద్ధాంతి





ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:
సంగారెడ్డి, 'గో'రక్షణ చట్టం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని ప్రభుత్వం చేయని పని గోరక్షకులు చేస్తున్నారని అఖిల భారత 'గో'సేవ ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణ గురుస్వామి అన్నారు. శనివారం రాత్రి సంగారెడ్డి జిల్లా పసల్వాడి లో శ్రీ జ్యోతిర్వాస్తు విద్యా పీఠం లో జరిగిన గోరక్ష సమ్మేళనములో అఖిల భారత గోసేవ ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణ గురుస్వామి ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం గో రక్షణ చట్టం అమలుచేయటం లో విఫలం అయిందన్నారు. గోవులను కాపాడుట కోసం అనేకమంది గోరక్షకులు, హిందూ సంఘాల కార్యకర్తలు నిరంతరం పనిచేస్తున్నారన్న సందర్భంగా గోరక్షకులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి అండగా నిలబడాల్సిన బాధ్యత నాయకులదన్నారు. గో రక్షకులకు కష్టం వచ్చినపుడు నేను ఉన్నాను అంటూ నాయకులు గోరక్షకుల పక్కన నిలవండి అదే వారికి కొండంత ధైర్యాని ఇస్తుందని అన్నారు. సమావేశాన్నిద్దేశించి జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు మహేశ్వర సిద్ధాంతి మాట్లాడుతూ.. గోవు విశ్వమాత మన అందరి తల్లి అని అన్నారు. హిందువులు తల్లిగా భావించే గోమాతను కాపాడుకోవాలన్నారు. హిందువుల ఉనికి గోమాత మనుగడతో ముడిపడి ఉందని గోవుల ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువు పై ఉందన్నారు. ప్రతి ఇంటిలో ఒక ఆవును పెంచుకోవడం ద్వారా గోసంతతిని వృద్ధి చేయాలని సూచించారు. గోవు మానవాళికి ఎంతో మేలు చేస్తుందని మానవ మనుగడ గో ఆధారితమైనదని అన్నారు. విహెచ్ పి స్టేట్ కో కన్వీనర్ అడ్వకేట్ జివిఎల్.నరసింహారావు మాట్లాడుతూ.. గో రక్షణ చట్టం ఆధారంగా గోవులను కాపాడమని ప్రభుత్వాన్ని కోరుతున్నా గోరక్షణ చట్టం అమలు చేయటంలో అలసత్వం వహిస్తుందన్నారు. కార్యకర్తలే స్వయంగా గోవులను రక్షించేందుకు నడుం బిగిస్తున్నారని అయితే గోవుల రక్షణలో కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేసులు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గో రక్షకులు ఎటువంటి కేసులకు భయపడాల్సిన పనిలేదని తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.విహెచ్ పి గో రక్ష ప్రముఖ్ సుభాష్ చందర్ మాట్లాడుతూ.. గో మాఫియాదారులను అడ్డుకొంటాం అక్రమ రవాణా దారులకు అడ్డుకట్ట వేస్తాం ప్రభుత్వం గో రక్షణ చట్టం అమలు చేయటం కోసం పోరాటం చేస్తాం అన్నారు. గోవుల ద్వారా లభించే గో ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ ఉపయోగించాలన్నారు. గో ఉత్పత్తుల తయారీలో ఆసక్తి గలవారికి అవసరమైన మెలుకువలు నేర్పిస్తామన్నారు. హిందూ రాజకీయ నాయకులు మారినప్పుడే హిందూ ధర్మం రక్షించబడుతుందని ఉద్ఘాటించారు. కార్యక్రమలో విహెచ్ పి జిల్లా ప్రెసిడెంట్ పవన్ కుమార్, జిల్లా కార్యదర్శి జయరాం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రవి, బజరంగ్ దళ్ విభాగ్ ప్రముఖ్ మనోజ్, జిల్లా ప్రముఖ్ లక్ష్మణ్ చిరంజీవి, బీజేపీ నాయకు కొండాపూర్ జగన్, ఆర్ఎస్ఎస్ నాయకు సురేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు వారోత్సవం కార్యక్రమం


## రైతులకు అవగాహన శిబిరం

రాయికోడ్ మే 3 (ప్రజాజ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నేడు "రైతు వారోత్సవం కార్యక్రమం" ఘనంగా నిర్వహించనున్నా రు. ఈ కార్యక్రమం స్థానిక రైతు వేదిక కార్యాలయంలో ఉదయం 8:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా రైతులకు పలు ముఖ్యమైన వ్యవసాయ అంశాలపై శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన కల్పించనున్నారు. ముఖ్యంగా: నేల ఆరోగ్య పరిరక్షణ,సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం,పంట రుణాల సదుపాయాలు,వ వ్యవసాయ యాంత్రీకరణ వంటి అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు, నిపుణులు రైతులకు మార్గదర్శకాలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని,ప్రభుత్వ సలహాలు మరియు సూచనలను అందిపుచ్చుకుని, మెరుగైన దిగుబడులు సాధించాలని అధికారులు కోరుతున్నారు.

## మహానందీశ్వర ఆశ్రమంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

### మహానందీశ్వర ఆశ్రమంలో పూజ్య శ్రీ శివానందగిరి మహారాజ్

జహీరాబాద్, మే 03(ప్రజా జ్యోతి న్యూస్)



నియోజకవర్గ మండల్ న్యాల్కల్ గ్రామం న్యాంతబాద్ లో గల మహానందీశ్వర ఆశ్రమంలో పూజ్య శ్రీ శివానందగిరి మహారాజ్ వారి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలు మే నెలలో నిర్వహించబడుతూ, భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే లక్ష్యంగా వివిధ పూజలు, హోమాలు, భజనలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, మంత్రోచ్ఛారణలు, భక్తి గీతాలు నిర్వ హించనున్నారు. భక్తులకు అన్నదానం, సేవా కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు ఆహ్వా నించారు. ఈ ఆశ్రమానికి మన రాష్ట్ర తెలంగాణ ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర నుండ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని అన్నారు. ఈ మహోత్సవాన్ని విజయ వంతం చేయడానికి ఆశ్రమ సభ్యులు, గ్రామస్థులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ధర్మమే జీవన మార్గం

### మహామండలేశ్వర్ డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్

### వైభవంగా మృత్యుంజయ జపయజ్ఞం

జహీరాబాద్, మే 03(ప్రజా జ్యోతి న్యూస్)



మన జీవితాన్ని సత్యం, న్యాయం, సద్భావన, మానవత్వం, సేవాభావం, బాధ్యతతో నడిపించడమే నిజమైన జీవన విధానం అని, ప్రతి ఒక్కరూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలని మహా మండలేశ్వర్, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ సంస్థాన్ పీఠాధిపతి డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. ఆదివారం బర్దిపూర్ దత్తక్షేత్రంలోని యజ్ఞశాలలో విశ్వంలోని సకల ప్రాణులకు మృత్యుభయం తొలగి ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని కోరుతూ నిర్వహించిన మహా మృత్యుంజయ శత సహస్ర లక్ష జపయజ్ఞం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఉదయం 10:15 నిమిషాలకు ప్రారంభమైన యజ్ఞం మధ్యాహ్నం 1:55 నిమిషాలకు పూర్ణాహుతితో ముగిసింది. భక్తులు, వైదిక పాఠశాల విద్యార్థులు కలిసి మహా మృత్యుంజయ మంత్రాన్ని లక్షసార్లు జపించారు. దీంతో ఆశ్రమ పరిసరాలు వేదమంత్రాలతో మార్మోగాయి. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వచ్చిన భక్తులు కూడా యజ్ఞానికి హాజరై మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, పీఠాధిపతులు అవధూతగిరి మహారాజ్, ఆనందగిరి మాత, నందినిగిరి మాత, అర్చకులు శ్రీపాద స్వామి, నాగయ్య స్వామి, వైదిక పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నీట్-యూజీ 2026 పరీక్ష దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా

# అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

ప్రజాజ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :
నీట్-యూజీ 2026 పరీక్ష దృష్ట్యా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ తారా డిగ్రీ కాలేజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - పోతిరెడ్డిపల్లి, కేంద్రీయ విద్యాలయం (ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ) పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఎస్పీ, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి





సాయంత్రం 5:00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లను తెరవడానికి అనుమతిలేదని, అదేవిధంగా సెక్షన్-163 బి.యన్.యస్.ఎస్ (సెక్షన్-144 సి.ఆర్.పి.సి) అమల్లో ఉంటుందని, గుంపులు గుంపులుగా తిరగడం నిషేధమని తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు.

## మెథడిస్ట్ 96వ జాతర ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, మే 03(ప్రజా జ్యోతి న్యూస్)



ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని గార్డెన్ నగర్, ఆల్లిపుర్ రెవ.జి బి గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చ అవరణంలో నిర్వహిస్తున్న మెథడిస్ట్ 96వ జాతర ముగింపు కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ, ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, హోతి గ్రామ సర్పంచ్ మచ్చేందర్, నాయకులు ప్రభు పటేల్, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 96 సంవత్సరాలుగా ఈ జాతర జరుపుకోవటం సంతోషంగా ఉంది అని, క్రైస్తవ్యం అంటే కేవలం ప్రార్థన మాత్రమే కాదు, ఎదుటివారిని ప్రేమించడం ఈ జాతర నుండి మనం వెళ్ళేటప్పుడు ఒక మంచి నిర్ణయం తీసుకుందాం. మన ఇరుగుపొరుగు వారి పట్ల దయతో ఉందాం, కష్టాల్లో ఉన్నవారికి చేయూతనిద్దాం. అదే మనం దేవునికి ఇచ్చే నిజమైన కానుక. ఈ కార్యక్రమాన్ని ఇంత అద్భుతంగా ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, కమిటీ సభ్యులకు నా ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ జాతరలో పాల్గొన్న ప్రతి కుటుంబం దైవ దీవెనలతో నింపబడాలని, మీ ఇళ్లలో సంతోషం వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు.

## ఆత్మీయ వాతావరణంలో సాగిన పూర్వ విద్యార్థుల కలయిక

**39 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు**

జహీరాబాద్ మే 03 (ప్రజా జ్యోతి న్యూస్)



ప్రభుత్వ ఉన్నత పాఠశాల మీర్జాపూర్ (బి)1987-88 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహా రెడ్డి పూర్వ విద్యార్థి న్యాయవాది సయ్యద్ అహమ్మద్, టీచర్ పాండయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని లెజెండ్ వాలీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 39 ఏళ్ల తర్వాత కలుసు కోవడంతో ఆనాటి మధురాను భూతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరితో ఒకరు కలుసుకుని పాత జ్ఞాపకాలను పంచు కున్నారు. గురువు లను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. పలువురు మాట్లాడుతూ తమ విద్యా జీవితంలో గురువుల మార్గదర్శకతే విజయానికి పునాది అయిందని ఇలాంటి సమావేశాలు బంధాలను మరింత బలపరు స్తాయని పేర్కొన్నారు.39 సంవత్సరాల తర్వాత కలుసు కోవడం చాలా ఆనందంగా ఉందని భావోద్వేగంగా తెలిపారు. కార్యక్ర మం లో పూర్వ విద్యార్థులు విద్యార్థి నులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిర్గాపూర్ నూతన అంగడి జోరుగా మేకల మార్కెట్ సందడి

కల్హేర్3 మే ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని సిర్గాపూర్ మండల కేంద్రంలో నూతన ఆదివారం మేకలు, గొర్రెల సంత ఉత్సాహంగా సాగింది. గతవారమే ప్రారంభమైన ఈ మార్కెట్లో రెండో వారం క్రయవిక్రయాలు భారీగా జరిగినట్లు కార్యదర్శి నవీన్ రెడ్డి తెలిపారు. కర్ణాటకతో పాటు కంగ్రి, నారాయణఖేడ్, కల్హేర్ మండలాల నుంచి వ్యాపారులు, వినియోగదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్థానికంగా మార్కెట్ అందుబాటులోకి రావడంతో గొర్రెల పెంపకందారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# పేదోళ్ల వద్ద పైసా వసూల్ చేసిన పంచాయతీ కార్యదర్శి?

**ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో 50 వేల రూపాయలు డిమాండ్**

**30 వేల రూపాయలు ఇవ్వడంతో సంతృప్తి**

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన**

**మునిదేవుని పల్లి పంచాయతీ కార్యదర్శి అరాచకాలు**



కొండాపూర్ ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం పేదల కల నెరవేర్చినందుకు ఓవైపు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు జరుగుతే విధుల్లో నుంచి తొలగిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హెచ్చరించిన ఆగని అక్రమాలు. కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామంలో డప్పు విట్టలయ్య అనే లబ్ధిదారి నుండి మొదటి బిల్లు బిస్మిట్ పూర్తయ్యాక ఒక లక్ష రూపాయలు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని అకౌంట్లో జమ అయ్యాయి. అకౌంట్లో డబ్బులు జమ అయిన విషయం తెలుసుకున్న ఉండు దేవునిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి 50 వేల రూపాయలు తనకు ఇవ్వాలంటూ పదే పదే ఫోన్ చేసి ఇబ్బంది గురి చేసి డబ్బులు డిమాండ్ చేయగా సార్ నేను పేదోన్ని అని బతిమిలాడగా గ్రామపంచాయతీ కార్మికుడు కొండల్ అనే వ్యక్తికి 30000 రూపాయలు ఇవ్వు నేను అతని దగ్గరినుండి తీసుకుంటాను అని ఇబ్బందుల గురి చేయగా డప్పు విట్టలయ్య పంచాయతీ కార్యదర్శి కిషోర్ చెప్పిన విధంగా గ్రామపంచాయతీ కార్మికునికి 30000/-రూపాయల నగదు మూడు నెలల క్రితం ఇచ్చాను అని తెలిపారు. అక్రమాలకు కేరాఫ్ అడ్డాగా మారిన మునిదేవుని పల్లి పంచాయతీ కార్యదర్శి కిషోర్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా, మండల పంచాయతీ అధికారుల అనుమతులు లేకుండానే వెంచర్లకు అనుమతులు ఇవ్వడం, గ్రామంలో ఎలాంటి పని చేయకుండా గ్రామపంచాయతీ ఖాతా లో నుండి డబ్బులు విత్ డ్రా చేయడం, ఇవేకాక అనేక అనేక అక్రమాలకు పాల్పడుతూ నేనే రాజు నేనే మంత్రి అనే విధంగా వ్యవహరిస్తున్న మునిదేవుని పల్లి పంచాయతీ కార్యదర్శి పై జిల్లా, మండల సంబంధిత అధికారులు విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్**

# వి.బి.ఎస్ ముగింపు కారిక్రమశీలో చిన్నారులకు బహుమతులను ప్రధానం

**జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా.**

జహీరాబాద్, మే 03(ప్రజా జ్యోతి న్యూస్)



నియోజకవర్గ జహీరాబాద్ మండలంలోని చిరాగ్ పల్లి గ్రామంలోని న్యూ అపోత్సాలిక్ చర్చిలో గత వారం నుండి జరుగుతున్న వి.బి.ఎస్ తరగుతుల ముగింపు కారిక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా. అస్మా మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధలు అత్యధిక ప్రభావ వంతమైనవీ అని, చిన్నతనం నుండే పిల్లలు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ కలిగి ఉండాలని, ఇతరులకు సహయ సహకారులుగా ఉండాలని, వి.బి.ఎస్ అనే వేదిక ద్వారా తమలో ఉన్న నైపుణ్యాలను ప్రదర్శించాలని కోరుతూ ఇలాంటి కారిక్రమాలు పిల్లలే కాకుండ పెద్దలు కూడా పాల్గోని తమ పిల్లలు మంచి కలలు కని వాటిని సాధించుకునే విధంగా సహయ పడాలని, అధ్యాత్మికంగా ఎదిగేందుకు చక్కటి అవకాశమన్నారు. ఈ కారిక్రమంలో మంచి నాట్యలు, పాటలు బైబిల్ కథలు మరియు సత్యాలను ప్రదర్శించిన చిన్న బిడ్డలకు బహుమతులు ఇస్తూ పాస్టర్ యం.అశోక్ కి సన్మానించడం జరిగింది. ఈ కారిక్రమంలో సంఘు లేమెన్ లాజర్, తుకారాం, అనిల్, రమేశ్, అబ్రహమ్, సంఘస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై దాడి -బంగారు తాళిబొట్టు దోపిడి



రాయికోడ్ మే 3 (ప్రజా జ్యోతి)

ఈ రోజు మధ్యాహ్నం సుమారు 1 గంటల సమయంలో చెర్ల రాయిపల్లి గ్రామ శివారులో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఔరాంగానగర్ గ్రామానికి చెందిన కొల్లూరి లక్ష్మి (33), భర్త రాజు, గొల్ల కులానికి చెందిన ఈమె గొర్రెలు మేపుతుండగా గుర్తు తెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. సమాచారం ప్రకారం, ఆ వ్యక్తి ముందుగా మాట్లాడటం ప్రారంభించి, అకస్మాత్తుగా ఆమె కళ్లలో కారంపొడి చల్లి, మెడలో ఉన్న సుమారు 3 తులాల బంగారు తాళిబొట్టు లాక్కొని పరారయ్యాడు. నిందితుడు లైట్ బ్లూ రంగు షర్ట్, ఫార్మల్ ప్యాంట్, సర్జికల్ మాస్క్ ధరించి ఉండగా, బైక్‌పై వేగంగా అక్కడి నుంచి తప్పించుకున్నాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన అనుమానాస్పద వ్యక్తులు లేదా సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు కోరుతున్నారు. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చైతన్యకిరణ్ సూచించారు.

# హేమా ఇండస్ట్రీస్ కంపెనీ ప్రాంగణంలో మంటలు

## షార్ట్ సర్క్యూట్ కారణంగా ధగ్నం

## గుంతపల్లి గ్రామ శివారులో సంఘటన





కొండాపూర్ ప్రజాజ్యోతి
మండల పరిధిలోని ఆదివారం అర్ధరాత్రి సుమారు 01:00 గంటల సమయంలో గుంతపల్లి గ్రామ శివారులో ఉన్న హేమా ఇండస్ట్రీస్ (ప్రైవుడ్)లో కంపెనీ, కంపెనీ ప్రాంగణంలో లో మంటలు చెలరేగినట్లు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి పోలీస్ వారు వెళ్ళి ఫైర్ సర్వీసులకు సమాచారం ఇచ్చి ఫైర్ సిబ్బంది సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ అగ్ని ప్రమాదంలో ప్లైవుడ్ రా మెటీరియల్స్, ఫిల్లింగ్ మెటీరియల్స్, ఫ్లష్ డోర్లు, యంత్రాలు మరియు ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయని కొండాపూర్ ఎస్సై ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదన్నారు.అలాగే పక్కనే ఉన్న గ్రీన్ (క్రాఫ్ట్) కంపెనీకి కూడా మంటలు వ్యాపించి అక్కడి యంత్రాలు, స్టాక్ మరియు ఇతర సామగ్రి దగ్ధమయ్యాయన్నారు. ప్రాథమిక విచారణ ప్రకారం ఈ ఘటన షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగింది. అయితే పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది. నష్టం వివరాలు ఇంకా అంచనా వేయాల్సి ఉందన్నారు.ఈ ఘటనపై కొండాపూర్ ఎస్ ఐ సోమేశ్వరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సమాజం తీరే ఇంత..!

## అక్రమాలపై రాస్తే ఆగ్రహం... రాయకపోతే విమర్శ...!

## పాత్రికేయుడి బాధ్యతపై పౌరసమాజం ద్వంద్వ వైఖరి

(నర్సాపూర్ – ప్రజాజ్యోతి, ప్రతినిధి)
సమాజం పోకడ విచిత్రంగా మారింది. తప్పును తప్పు అని ఎత్తిచూపితే ఒక బాధ.. ఎత్తిచూపకపోతే మరో ఆవేదన. ముఖ్యంగా నర్సాపూర్ లాంటి పట్టణ కేంద్రాల్లో విలేకరి వృత్తి 'కత్తి మీద సాము'లా తయారైంది. సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అక్రమాల్ని ఎండగడితే సమాజం స్పందిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది.

**కల్తీపై రాస్తే.. చిరువ్యాపారులపై ప్రతాపమా?**

పట్టణంలోని పలు ప్రాంతాల్లో చిరు వ్యాపారులు తమ పొట్టకూటి కోసం వ్యాపారాలు చేసుకుంటున్న మాట వాస్తవమే. అయితే, వీరిలో కొందరు లాభాపేక్షతో ఆహార పదార్థాలను కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. బాధ్యతాయుతమైన పాత్రికేయుడిగా ఈ అక్రమాలను వెలుగులోకి తెస్తే.. "పాపం చిన్న వ్యాపారుల పొట్ట కొడతారా? వారిపైనే మీ ప్రతాపమా?" అంటూ సమాజంలోని కొందరు మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ కల్తీ అనేది నేరం అని తెలిసినా, సానుభూతి ముసుగులో ఆ తప్పును కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోంది.

**రాయకపోతే.. 'నాలుగో సింహం' నిద్రపోతుందా?**

అదే సమయంలో.. ఒకవేళ ఏదైనా కారణంతో వార్త ప్రచురితం కాకపోతే, ప్రజలే మళ్ళీ గొంతు ఎత్తుతున్నారు. "ప్రజారోగ్యం పాడవుతుంటే విలేఖరులు ఏం చేస్తున్నారు? వ్యవస్థలో నాలుగో సింహం నిద్రపోతుందా?" అంటూ మరో మారు ప్రశ్నిస్తారు. అంటే, అక్రమాలను రాస్తే ఒక గొడవ, రాయకపోతే మరో గొడవ అన్నట్లుగా పరిస్థితి తయారైంది.

**మారాల్సింది ఎవరు?**

సమాజ హితం కోరి వార్తలు రాసినా, వ్యక్తుల ప్రయోజనాల కోసం నిజాలను దాచాలని చూడటం ఎంతవరకు సమంజసం? నలుగురికి మేలు జరిగే పని చేసినప్పుడు అండగా ఉండాల్సింది పోయి, తప్పు చేసే వారికి వత్తాసు పలకడం విచారకరం. సమాజం తన పోకడను మార్చుకోనంత కాలం, వ్యవస్థలో మార్పు రావడం కష్టమే. అక్రమాల్ని ప్రశ్నించే గొంతుకను ప్రోత్సహించాల్సింది పోయి, ప్రశ్నార్థకం చేయడం పౌరసమాజం విజ్ఞతకే వదిలేయాలి.

# వాలీబాల్ వేసవి శిబిరం ప్రారంభం

## ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్



కౌడిపల్లి, ప్రజా జ్యోతి, మే 3:
కౌడిపల్లి మండల కేంద్రంలో వాలీబాల్ వేసవి శిబిరాన్ని స్థానిక ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ శిబిరం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతోంది. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ సెంటర్ ప్రతిరోజు ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు జరుగుతుంది. ఈ శిబిరం ముఖ్య ఉద్దేశం పిల్లలు ఫోన్లు, టీవీలకు అలవాటు పడకుండా దూరంగా ఉంచి, శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా తయారుచేయడం అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ, వాలీబాల్ వంటి క్రీడలు పిల్లలలో క్రమశిక్షణ, ఆరోగ్యం, సమన్వయం పెంపొందించడానికి ఉపయోగపడతాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ శిబిరానికి పంపించి సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ, 14 సంవత్సరాల లోపు ఆడ, మగ పిల్లలకు వాలీబాల్ కోచింగ్ అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 7989883389 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవేందర్, నాగరాజు, వీరేశం గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహాన్ని ప్రారంభించిన సర్పంచ్ కోడి గంగారం


కల్హేర్ 3 మే ప్రజాజ్యోతి



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లోని లబ్ధిదారులైన గజ్జల గంగామణి యొక్క నూతన గృహప్రవేశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఈరోజు నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ కోడి గంగారం.. ఉపసర్పంచ్. పెరుమళ్ళ మహేష్. స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు లబ్ధిదారుని యొక్క నూతన గ్రహాన్ని ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా సర్పంచ్ కోడి గంగారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉండి ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులు వారికి అన్ని రకాల సౌకర్యాలుతో సకాలంలో బిల్లు చెల్లించడానికి ఆస్కారం ఉంటుందని అర్హత ఉన్నవారు కచ్చితంగా నూతన గృహములను కట్టుకోవాలని తెలిపారు

# మంత్రిని కలిసిన సర్పంచ్ సాయికిరణ్

అందోలు, మే03, (ప్రజాజ్యోతి):



బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేరడిగుంట గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయి కిరణ్ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి మంత్రి కి వివరించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధుల మంజూరు ఆవశ్యకతను వివరించి చెప్పారు. మంత్రితో సమావేశం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ సాయికిరణ్ ప్రజా జ్యోతితో మాట్లాడారు. పార్టీలు వేరు అయినా గ్రామ అభివృద్ధి కోసం మంత్రిని కలిశానని అన్నారు. గ్రామానికి ప్రత్యేక నిధులు మంజూరు అయితే గ్రామ అభివృద్ధి మరింత వేగవంతంగా కొనసాగుతుందని అందుకోసమే తాను మంత్రిని కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు చెప్పారు. తాను ప్రస్తావించిన అంశాల పట్ల పార్టీల ప్రస్తావన లేకుండా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సాయికిరణ్ తెలిపారు.

# "కాంగ్రెస్ నేతలు చిప్ప పట్టుకుని ఢిల్లీ వెళ్తున్నారు": ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు




ప్రజాజ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :
ఈ నెల 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ కు రానున్నారు ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు...."తెలంగాణ రాజకీయాల్లో నిధుల రగడ ముదురుతోంది. కేంద్రం వర్సెస్ రాష్ట్రం అన్నట్లుగా సాగుతున్న మాటల యుద్ధంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నిధులపైనే బతుకుతోందని, కాంగ్రెస్ నేతలు చిప్ప పట్టుకుని ఢిల్లీ వెళ్తున్నారంటూ ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి."బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడి పెంచారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.?కాంగ్రెస్ నాయకులు నిధుల కోసం చిప్ప చేతబట్టుకుని ఢిల్లీ వీధుల్లో తిరుగుతున్నారని, కేంద్ర మంత్రుల కాళ్లవేళ్ల పడుతున్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణలో రైతు ఇంకా బతికున్నాడంటే అది కేవలం మోదీ ప్రభుత్వం పుణ్యమేనని ఆయన స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, ఆ నిధులన్నీ కేంద్రమే ఇస్తోందని గుర్తు చేశారు."కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన ఈ 'చిప్ప' వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణు లు ఎలా స్పందిస్తాయో చూడాలి. మొత్తానికి నిధుల అంశం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది."

# మట్టి కుండలు ఎండాకాలంలో సహజ చల్లదనాన్ని అందించి, బీద వాళ్ళ ఫ్రిజ్లు

**ఆరోగ్యకరమైన నీటిని అందించడం వల్ల ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి.**



**కల్హార్ 3 మే ప్రజాజ్యోతి**

వేసవికాలంలో బీద ప్రజలకు చల్లని నీళ్లు అందించే కొత్త తరహా ప్రజలకు అందనంత ఎత్తులో ఉండే మట్టి కుండలు వాటి ప్రాముఖ్యత.

**ఎండాకాల ప్రాముఖ్యత**

మట్టి కుండలు పోరస్‌గా ఉండటం వల్ల బయటి గాలి, తేమ లోపలికి చొచ్చుకుని నీటిని సహజంగా చల్లబరుస్తాయి, ఫ్రిజ్ నీటిలా శరీరానికి హాని చేయవు. ? ఇందులోని కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి ఖనిజాలు నీటికి కలిసి జీర్ణక్రియ మెరుగుపరచి, డీహైడ్రేషన్‌ను నివారిస్తాయి. ?

**కుమ్మరి జీవన విధానం**

కుమ్మరులు మట్టిని చేరుకుని చక్రాలపై ఆకారం చేసి, వేమంతో కాల్చి కుండలు తయారు చేస్తారు; ఇది వారి సాంప్రదాయ వృత్తి. ? ఎండాకాలంలో మాత్రమే డిమాండ్ ఎక్కువగా ఉండటం వల్ల, ఆ సీజన్ ఆదాయంతో సంవత్సరం జీవించాల్సి వస్తుంది. ?

**ప్రభుత్వ చేయూత**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కుమ్మరులకు స్వయం ఉపాధి రుణాలు, 80% సబ్సిడీతో ఆధునాతన యంత్రాలు అందిస్తున్నాయి. బీసీ కార్పొరేషన్ ద్వారా ముడి మట్టి, పని ముట్టలకు సహాయం అందించి కుల వృత్తిని ప్రోత్సహిస్తున్నాయి. ?మట్టి కుండల తయారీ సాంప్రదాయ చక్రకార విధానంతో జరుగుతుంది, ఇది కుమ్మరుల కళాంగా పరిగణించబడుతుంది.

**మట్టి సేకరణ**

చెరువులు, కుంటల నుంచి ఒండ్రు మట్టిని సేకరించి, రాళ్లు, చెత్త తొలగించి కాళ్లతో బాగా తొక్కి ముద్దలుగా తయారు చేస్తారు; ఒకరోజు ముందు నానబెట్టి, బూడిద, మట్టి కలిపి 1-2 రోజులు తడిగా ఉంచుతారు.

ఆకారం రూపొందించడం

కుమ్మరి చక్రం (పొట్టరీ వీల్) మీద మట్టిని ఉంచి, చేతులతో తిప్పుతూ కుండ ఆకృతిని ఇసుక, నీళ్లతో సర్దుతూ మలుస్తారు; డిజైన్, మెరుగులు (లైనింగ్) చేస్తారు.

ఎండించడం

తయారైన కుండలను 5-7 రోజుల పాటు నీటి చల్లదనం లేకుండా ఆరబెట్టి, పొడి అవ్వని వరకు ఉంచుతారు.

**కాల్చడం**

బట్టీలో 200-300 కుండలు పేర్చి కింది నుంచి మంట పెట్టి 30-50 రోజులు (8-12 గంటలు ప్రతి సారి) కాల్చి ధృఢంగా మార్చుతారు. ?మట్టి కుండల కాల్చే బట్టీ (వాము లేదా కిల్న్) సాంప్రదాయ పద్ధతిలో భూమిపై పేర్చి తయారు చేస్తారు.

**బట్టీ నిర్మాణం**



ఆరిన కుండలను మొదట కుంకుమపొడి లేదా లేత మట్టితో కోటింగ్ చేసి, ఒకదాని మీద ఒకటి పేర్చి గుండ్రని ఆకారంలో (సుమారు 200-300 కుండలు) స్థాపిస్తారు; కిందలో ఖాళీలు అయ్యేలా వేరుపెడతారు. పైన మట్టి, పొయ్య కప్పు (చిమ్ము) పెట్టి మూసివేస్తారు.

**కాల్చే ప్రక్రియ**

కింది ఖాళీల్లో చెట్లు, రాళ్లు, చెత్త వేసి మంట పెట్టి 8-12 గంటలు లేదా 1-2 రోజులు కాల్చుతారు; మంట బయటికి రాకుండా చూస్తారు. ? వాము చల్లారాక (1-2 రోజులు) మెల్లగా పై కప్పు తొలగించి కుండలు తీస్తారు.

**జాగ్రత్తలు**

మంట తక్కువగా ఉంటే కుండలు పేలి పోతాయి; ఎక్కువగా ఉంటే చీలవుతాయి, అందుకే అనుభవం ముఖ్యం. ?సాంప్రదాయ మట్టి కుండల కాల్చడానికి మంట పెట్టినప్పుడు 8-12 గంటలు పడుతుంది.

**మంట సమయం**

కింది నుంచి మంట పెట్టి మూడు గంటల నుంచి రాత్రి 6-7 గంటల వరకు కొనసాగించి, మొత్తం 12-24 గంటలు కాల్చుతారు; కుండలు రెడ్ కలర్ వచ్చే వరకు చూస్తారు.

**చల్లారడానికి సమయం**

కాల్చిన తర్వాత 1-2 రోజులు లేదా 30-50 రోజుల వరకు చల్లారకుండా ఉంచి, మెల్లగా తీస్తారు. ? మొత్తం ప్రక్రియకు 2-3 రోజులు పడుతుంది. ?కాల్చిన మట్టి కుండలు చల్లారాక నీళ్లు పోసి శుభ్రం చేసి, సహజ చల్లదనం, ఆరోగ్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు.

**మొదటి ఉపయోగం**

కొత్త కుండను నీళ్లతో తిలకరించి, ఇసుక లేదా పాత బట్ట చుట్టిన స్టాండ్ మీద ఉంచి, మంచి నీళ్లు పోసి 1-2 రోజులు నీటి చల్లదనం కోసం వాడతారు. ? వంట కోసం అయితే, మట్టి, నీళ్లు, గుజ్జు కలిపి మండా 2-3 సార్లు చేసి సీజనింగ్ చేస్తారు.

**రోజువారీ ఉపయోగాలు**

ఎండాకాలంలో నీటి నిల్వకు ప్రధానంగా వాడతారు, సహజంగా చల్లబరుస్తుంది.

వంట పాత్రలుగా, పాలు, కూజాలు, పూల కుండలుగా ఉపయోగిస్తారు.

ఆచారాలు, పెళ్లిలో గరికపాత్రలుగా ప్రత్యేక ఉపయోగం. ?

శుభ్రం చేసేటప్పుడు మెల్లగా కడిగి, నీడలో ఆర్ద్రంగా ఉంచాలి. ?మట్టి కుండల్లో నీళ్లు చల్లగా ఉండటానికి ప్రధాన కారణం భాష్పీభవనం (ఆవిరిభవనం).

భాష్పీభవన ప్రక్రియ

మట్టి కుండలు సూక్ష్మ రంధ్రాలతో (పోరస్) ఉండటం వల్ల లోపలి నీళ్లు కొద్దిగా బయటికి చెమ్మలుగా వస్తాయి; ఈ చెమ్మ బయటి వేడి గాలిలో ఆవిరిగా మారడానికి కుండలోని నీటి వేడిని తీసుకుంటుంది, ఫలితంగా లోపలి నీరు చల్లబడుతుంది. ?

అదనపు కారణాలు

మట్టి సహజ ఉష్ణ నిరోధకం కావడం, కుండం బట్టపై లేదా నీడలో ఉంచటం వల్ల కూడా చల్లదనం పెరుగుతుంది; ఫ్రిజ్‌లా ఆర్టిఫిషియల్ చల్లదనం కాకుండా సహజంగా జరుగుతుంది.

కుమ్మరి వృత్తిదారులకు తెలంగాణ,

ప్రభుత్వాలు మట్టి కుండల తయారీకి ఆధునిక యంత్రాలు, శిక్షణ,




రుణాలు అందిస్తున్నాయి.

ఆధునిక యంత్రాల సబ్సిడీ

ప్రభుత్వం మట్టి పాత్రల తయారీ కిట్‌లకు 80% సబ్సిడీ (రూ.1.93 లక్షల వరకు) ఇస్తుంది; లబ్ధిదారులు రూ.15 వేలు, బ్యాంకు రుణం రూ.1.14 లక్షలు చెల్లించాలి. ? హుజూరాబాద్ వంటి ప్రాంతాల్లో మండలానికి ఒక ఆధునిక బట్టీ (వాము) మంజూరు చేస్తున్నారు. ?

శిక్షణ ఒ రుణ సాయం

భూదాన్ పోచంపల్లిలో 350 మందికి మట్టి కుండల తయారీ శిక్షణ ఇచ్చి, వారి ద్వారా 4 వేల మందికి విస్తరించారు. ? 2014-23 మధ్య రూ.49 కోట్లు కేటాయించినా, రూ.12 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

సవాళ్లు

మిషన్ కాకతీయ వల్ల మట్టి కొరత, ప్లాస్టిక్ పాత్రలు పెరగడం వల్ల డిమాండ్ తగ్గడం; సహకార సంఘాలు లేకపోవడం వల్ల సమస్యలు. ?కుమ్మరులకు ప్రధానంగా పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా రుణ సాయం అందుతుంది.

పీఎం విశ్వకర్మ యోజన

కుమ్మరులు సహా 18 సాంప్రదాయ కళాకారులకు రూ.1-3 లక్షల వరకు రుణాలు, 5% వడ్డీ మాత్రమే చెల్లించాలి (మిగతా ప్రభుత్వ సబ్సిడీ); పూచీకత్తు లేదు. శిక్షణ, పని ముట్టల కొనుగోలుకు కూడా సాయం అందిస్తారు.

**ఇతర సాధారణ పథకాలు**

ముద్ర లోన్ (పమ్మీ ): మైక్రో రుణాలు రూ.50 వేలు నుంచి 10 లక్షల వరకు, పూచీకత్తు లేకుండా.

స్వయం సహాయక సంఘాల ద్వారా బీసీ కార్పొరేషన్ రుణాలు, 80% సబ్సిడీతో యంత్రాలు (మునుపటి సమాచారం).

దరఖాస్తు కోసం సమీప బ్యాంకు లేదా పోర్టల్ (పీఎంవిశ్వకర్మ .గవర్నమెంట్ .ఇకుమ్మరి వారి మట్టికళ అంతరించిపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుని వారికి ప్రోత్సాహం అందించాలి.

సవరించిన రూపం కుమ్మరి వారి మట్టికళ అంతరించిపోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని, వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలి.

కొంచెం బలంగా చెప్పాలంటే

కుమ్మరి వారి సంప్రదాయ మట్టికళలు అంతరించిపోకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని, ఆ కళాకారులకు తగిన ప్రోత్సాహం అందించాలి.

ఇది నినాదంగా, వ్యాసంగా, )

.పీఎం విశ్వకర్మ యోజనలో 18 సాంప్రదాయ చేతివృత్తులు కలిగి ఉన్నాయి, కుమ్మరి వృత్తి కూడా ఇందులో చేరింది. ?

**18 చేతివృత్తులు**

వడ్రంగి (కార్పెంటర్/సుతార్)
స్వర్ణకారులు (గోల్డ్ స్మిత్)
కుమ్మరి (పాటరీ/మట్టి కుండల తయారీ)
కమ్మరి (బ్లాక్ స్మిత్)
శిల్పులు (స్కల్ప్టర్స్)
రాతి పని చేసేవారు (స్టోన్ బ్రేకర్/మేయ్సన్)
చెప్పులు తయారు చేసేవారు (కోబ్లర్స్/చర్మకారులు)
మేసన్ (బ్రిక్‌లేర్)
తాపీ పని (బ్యాంబూ వర్కర్స్)
బుట్టలు/చాపలు/పొరకల తయారీ (బెల్ మెటల్ వర్కర్స్)
తాళ్లు అల్లేవారు (లాక్ స్మిత్స్)
సాంప్రదాయ బొమ్మల తయారీ (కొబ్బరి నార బొమ్మలు)
క్షురకులు (బార్బర్స్/నాయీ)
పూలదండలు/మాలలు అల్లేవారు
రజకులు (లాండ్రీ/ధోబీ)
దర్జీలు (టైలర్స్)
చేపల వలల తయారీదారులు
సుత్తి/పని ముట్టలు తయారీ (హామర్ ఒ టూల్ మేకర్స్) ?చేతి వృత్తుల సాంప్రదాయకలను కాపాడటం అత్యంత ముఖ్యం. ఇవి మన సంస్కృతి, ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయి.

సవరించిన రూపం

సాంప్రదాయ చేతి వృత్తుల కళలను కాపాడి, ప్రోత్సహించాలి.

బలమైన వాక్యం

మన సాంప్రదాయ చేతి వృత్తుల కళాకారులను కాపాడటానికి ప్రభుత్వం, సమాజం కలిసి చర్యలు తీసుకోవాలి.

**విస్తృత రూపం**

కుమ్మరి, చాకలి, పద్మశాలి వంటి సాంప్రదాయ చేతి వృత్తుల కళలు అంతరించిపోకుండా కాపాడాలి. ప్రభుత్వం శిక్షణ, రుణాలు, మార్కెట్లు అందించి వీరిని ప్రోత్సహించాలి.

# రుచి వెనక రోగం.. పట్టించుకోని యంత్రాంగం!

## నర్సాపూర్‌లో వీధి వ్యాపారుల ఇష్టారాజ్యం !



**నర్సాపూర్, మే 03 (ప్రజాజ్యోతి)**
చూడగానే ఊరించే రంగులు.. నోరూరించే రుచులు.. కానీ ఆ రుచి వెనుక రోగాల ముప్పు పొంచి ఉందన్న నిజాన్ని నర్సాపూర్ పట్టణ ప్రజలు విస్మరిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్ పరిసరాల్లో వెలుస్తున్న చిరు వ్యాపార కేంద్రాల్లో పారిశుధ్యం పడకేసింది. నిబంధనలు పాటించాల్సిన వ్యాపారులు కాసుల వేటలో పడి సామాన్యుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.

**నిబంధనలు బేఖాతరు..**

ఆహార భద్రతా ప్రమాణాల ప్రకారం విక్రయదారులు పాటించాల్సిన కనీస జాగ్రత్తలు ఇక్కడ ఎక్కడా కానరావడం లేదు. పానీపూరి, చాట్ మసాలా వంటి పదార్థాలను వడ్డించేటప్పుడు చేతులకు గ్లౌజులు ధరించడం తప్పనిసరి. కానీ, వ్యాపారులు నేరుగా చేతులతోనే వడ్డిస్తున్నారు. శీతల పానీయాలు, లస్సీలు మరియు పానీపూరి తయారీలో వాడుతున్న నీరు ఎంతవరకు సురక్షితమో ఎవరికీ తెలియదు. రోడ్ల పక్కనే ఉండటంతో వాహనాల నుంచి వచ్చే దుమ్ము, ధూళి నేరుగా ఆహార పదార్థాలపై పడుతున్నా.. మూతలు పెట్టే నాథుడే కరువయ్యాడు.

**అధికారుల 'చిరు' నిర్లక్ష్యం!**

వీరు చిరు వ్యాపారులు కదా అనే ఉదాసీనత మున్సిపల్ అధికారుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. పట్టణంలో ఇన్ని ఆహార కేంద్రాలు నడుస్తున్నా, కనీసం ఒక్కసారి కూడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి అపరిశుభ్రం, నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మండలంలో పక్కదారి పడుతున్న భారత్ గ్యాస్

- సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యంతోనే భారత్ గ్యాస్ బ్లాక్ మార్కెట్కు
- కొండాపూర్ గ్రామానికి భారత్ గ్యాస్ బందే

గ్రామానికి రావాల్సిన భారత్ గ్యాస్ పక్కదారి పడుతుందంటున్న ప్రజలు

రెండు నెలలుగా అవస్థలు పడుతున్న ప్రజలకు భారత్ గ్యాస్ అందడం లేదంటున్నారు

- భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యంతో బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారని అనుమానాలు

**మనోహరాబాద్, మే 03 (ప్రజాజ్యోతి)**
మెదక్ జిల్లా చేగుంట నుంచి భారత్ గ్యాస్ సరఫరా చేస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యంతో మనోహర మండలంలోని గ్రామాలకు రావలసిన భారత్ గ్యాస్ పక్కదారి పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలో పక్కదారి పడుతున్న భారత్ గ్యాస్ కొండాపూర్ గ్రామానికి రెండు నెలలు కావస్తున్న వినియోగదారులకు భారత్ గ్యాస్ సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని ఆ గ్రామ ప్రజలు భారత్ గ్యాస్ ఏజెన్సీ పై మండిపడుతున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కల్లకల్ గ్రామంలో ఇతర రాష్ట్రాల వారు ఉండటంతోనే ఈ భారత్ గ్యాస్ తప్పుదోవ పడుతుందని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండాపూర్ గ్రామానికి ఇతర కంపెనీలకు చెందిన గ్యాస్ సర్ఫరలేఖ ముందే మొట్టమొదటి గ్యాస్ భారత్ గ్యాస్ అని మహిళలు భారత్ గ్యాస్ ఏజెన్సీ పై పలు ఆరో స్తున్నారు. భారత్ గ్యాస్ ఏజెన్సీ చేగుంట నుంచి దాదాపు 40 కిలోమీటర్లు చేస్తున్నారు అయినప్పటికీ బ్లాక్ మార్కెట్కు తరలించి అధిక




సొమ్ము చేసుకొని వినియోగదారులకు భారత్ గ్యాస్ సరోఫరల్ నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సివిల్ సివిల్ సప్లై అధికారులు పట్టించుకోకపోవడం మరొక నిదర్శనం అని చెప్పుకోవచ్చని సివిల్ సప్లై అధికారులపై పలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు హోటళ్లలో కమర్షియల్ గ్యాస్ వాడాల్సి ఉన్న ఎల్పిజి గ్యాస్ వాడుతున్న సివిల్ సప్లై అధికారులు గుడ్డి గుర్రం పళ్ళు తోముతున్నారని పలువురు మహిళలు అధికారులపై మండిపడుతున్నారు.

# ఘనంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం

## - ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) మే 03:**
మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చారనాల నడుమ పట్టు వస్త్రాలు తలంబ్రాలతో అంగరంగ వైభవంగా జరిపించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ఒడిబియ్యం పోశారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని పల్లెగడ్డ గోపాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. మంత్రిని ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు బస్వరాజ్ , వైస్ చైర్మన్ ఘటంగారి ఈశ్వరప్ప పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరభద్ర స్వామి భద్రకాళి గుళ్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా విలేకరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు , యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి దంపతులకు కళ్యాణ శుభలేఖ అందజేత

**హవేలి ఘనపూర్ (ప్రజాజ్యోతి)**



మే:03హవేలిఘనపూర్ మండలం గాజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప. సాయిలు కుమార్తె వివాహం ఈ నెల 10వ తేదీన మెదక్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జరగనుంది. ఈ నేపథ్యంలో గురువారం సాప.సాయిలు, గ్రామ నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని కొంపల్లిలో మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి దంపతులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి,వివాహానికి విచ్చేసి ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాప. శ్రీనివాస్ ,సురేష్,శ్యామ్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ సుధాకర్



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) మే03:**
మండల కేంద్రంలోని గొల్లగూడెంలో ఇందిరమ్మ ఇళ్లు కురుమ బీరప్ప గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టేక్మాల్ గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదవారు సొంత ఇల్లు కట్టుకోవాలన్న కళ నెరవేరుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సుబేదార్ మా కిషన్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కమిటీ చైర్మన్ షేక్ మజహర్ ,మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య ,టేక్మాల్ గ్రామ అధ్యక్షులు భక్తుల కిషోర్ ,శ్రీధర్ చారి ,మానయ్య , నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలనకు గ్రామస్థుల ఏకాభిప్రాయం

## స్వచ్ఛ భారత్‌లో భాగంగా మల్కాపూర్‌లో విస్తృత శుభ్రత కార్యక్రమం

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 03:**
తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 399వ వారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది. గ్రామంలోని 7, 8 వార్డుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం పూర్తిగా తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. సిసి రోడ్లను ఊడ్చి పరిశుభ్రంగా మార్చారు. గ్రామ ప్రజల సహకారంతో మల్కాపూర్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడమే తమ లక్ష్యమని సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు జిన్న కృష్ణ, వేణుగోపాల్, సరిత పరమేష్, ఆలయ చైర్మన్ స్వామి, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు




## వేస్ట్ ఇటుకపొడికి అనుమతి ఉండదా...

**- ముప్పిరెడ్డిపల్లి బ్రిక్స్ పరిశ్రమ నుంచి కొండాపూర్ పారిశ్రామికవాడలోకి అర్ధరాత్రి వరకు అక్రమ తరలింపు**

**- మా దందా మా ఇష్టం అంటున్న అక్రమార్కులు**

మనోహరాబాద్, మే 03 (ప్రజాజ్యోతి)



మండలంలోని జోరుగా వేస్ట్ ఇటుక పొడి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా కొండాపూర్ పారిశ్రామిక వాడలోని ఓ ప్రైవేట్ పరిశ్రమకు అక్రమార్కులు అర్ధరాత్రి వరకు ఇటుకపొడిని తరలిస్తున్నారు. శనివారం పట్టపగలే అనుమతి ఉన్న మట్టి లారీలతోపాటు వేస్ట్ ఇటుక పొడి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తూ మా దందా మా ఇష్టం అంటూ చెలరేగిపోతున్న అక్రమ వేస్ట్ ఇటుకపొడి దందాదారులు కాసులు చేసుకొని ఇష్ట వ్యవహారితో వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆదివారం అధికారులకు సెలవు దినం కావడంతో రెచ్చిపోయిన అక్రమ వేస్ట్ ఇటుక పొడి ఇష్ట రాజ్యాంగ తరలిస్తూ హిస్టారీతిలో చెలరేగిపోతున్నారు. ఇలా నెల రోజులుగా కొనసాగుతున్న అధికారులు మాత్రం మొద్దు నిద్రపోయి ఏ మాకేం అవసరం అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు కళ్ళకు కట్టినట్లుగా కనబడుతుంది. అధికారుల చేతివాటమే పట్టా పగలు ఈ దందా కొనసాగుతుందని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అయినప్పటికీ అధికారుల ముందట చెవిటోడి ముందు శంఖం ఊదినట్లుగా ఉన్నదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పడాలపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**నాచారం గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా**

తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 03:



తూప్రాన్ మున్సిపాలిటీ 11వ వార్డ్ పడాలపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కాగా ఘనంగా గృహప్రవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాచారం గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కౌన్సిలర్లు దుర్గం సబిత, నాగేష్, కాంగ్రెస్ యువ నాయకుడు వర్గంటి గౌతమ్ గౌడ్, మల్లేష్ యాదవ్, స్వామి గౌడ్, లవ్ కుమార్ తదితరులు పాల్గొని,ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న గృహ యజమానికి అభినందనలు తెలిపారు.పేద ప్రజలకు అండగా నిలుస్తూ, ఇల్లు లేని అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు దశల వారీగా బిల్లుల చెల్లింపు కొనసాగుతుందని నాయకులు తెలిపారు.

## పాఠశాల టాపర్ కు మంత్రి సన్మానం

టేక్మాల్ (ప్రజాజ్యోతి) మే03:

మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ముద్దాపురం వైష్ణవి 550 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచిన వైష్ణవికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శాలువాతో సన్మానించారు.



# పైతరలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

**కనుల పండువగా భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి కళ్యాణం, మండపం ప్రారంభం**

**ఆశీస్సులు అందించిన ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి**

**కదిలివచ్చిన అధికార యంత్రాంగం**

**రిటైర్డ్ డిజిపి, జిల్లా అదనపు కలెక్టర్,ఎమ్మెల్యే, ఇంచార్జి రాజిరెడ్డి**

**నిస్వార్థ సేవే లక్ష్యం - జన్మస్థలం రుణం తీర్చుకుంటా - దాత..ఎల్లుగారి రామకృష్ణ రెడ్డి**





మెదక్ ప్రతినిధి కొల్చారం (ప్రజాజ్యోతి ) మే 03 :
కళ్యాణ మండపం ప్రారంభోత్సవం ఆధ్యాత్మిక శోభతో, వేద మంత్రోచ్చారణలతో వైభవంగా హిందూ సాంప్రదాయంలో ఒక ముఖ్యమైన ఘట్టం నిర్వహించారు. ఆ కళ్యాణ మండపం ప్రారంభోత్సవం ఎల్లు గారి రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టగా ఆధ్యాత్మిక నూతన మండపంలో విఘ్నేశ్వర పూజ, వాస్తు పూజ, మరియు గణపతి హోమం వంటి కార్యక్రమాలతో కార్యక్రమం ప్రారంభమై వేద పండితులైనా నాగరాజు పంతులు మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల హోరులో శ్రీ భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను మండపంలోకి తీసుకువచ్చి దైవిక కళ్యాణాన్ని వీక్షించడం ద్వారా భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

దింతో పైతర గ్రామంలో ఆదివారం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నిండుకుంది.ఇట్టి మహోన్నత కార్యక్రమం రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి పర్యవేక్షణ లో జరుగగా రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్ మెంచ్ నగేష్ గౌడ్, స్థానిక శాసనసభ్యులు వాకిటి సునీతా లక్ష్మా రెడ్డి, నర్సాపూర్ అర్డీఓ రామకృష్ణ,నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ డి ఎస్పీ ప్రసన్న కుమార్, రూరల్ సి ఐ జార్జ్ లు హాజరై ఆధ్యాత్మిక ప్రసంగాలు చేయడం ద్వారా భక్తులకు భక్తిభావన మరింత కలిగింది. గ్రామంలో కల్యాణ మండపం నిర్మాణం పేద, మధ్యతరగతి ప్రజల వివాహాలు, ఇతర శుభకార్యాలను తక్కువ ఖర్చుతో జరుపుకోవడానికి అత్యంత అవసరం. ఇవి కమ్యూనిటీ హాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రభుత్వ అవసరాల (స్పందన) కోసం ఉపయోగపడతాయని అతిథులు పేర్కొన్నారు.అనంతరం అన్నదాన వితరణ చేశారు.లక్షలు వెచ్చించి కల్యాణ మండపం నిర్మించడం పట్ల గ్రామస్తులు రామకృష్ణ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ప్రారంభోత్సవంలో అనంత రాంరెడ్డి, భూపాల్ రెడ్డి ల ఆక్కలు హంస, పద్మ , మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు యాభన్న గారి రవితేజ రెడ్డి,మండల బి ఆర్ ఎస్, కాంగ్రెస్ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, మల్లేష్ గౌడ్, బి ఆర్ ఎస్ యువత మండల అధ్యక్షులు సంతోష్ రావు, ఎస్సై అహ్మద్ మోహినోద్దీన్,కోనాపూర్ సర్పంచ్ మోత్కూమల్లేష్, వెంకట్ గౌడ్, నర్సాపూర్ రాజు యాదవ్, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి,తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా కల్యాణ మండపం ప్రారంభం

**విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

**సర్పంచ్ ల పోరం మండల అధ్యక్షులు రవితేజ రెడ్డి**

కొల్చారం (ప్రజాజ్యోతి ) మే 03:
పైతర లో నిర్వహించిన కళ్యాణ మండప ప్రారంభానికి అతిరథ మహారథులు విచ్చేసి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులు పొంది విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పైతర సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ గురు మాధవానంద సరస్వతి స్వామి వారు ప్రత్యేకంగా హాజరై. ఆశీర్వచనాలతో పైతర గ్రామ వాస్తవ్యులు పెద్దలు ఎల్లుగారి రామకృష్ణారెడ్డి వారి సతీమణి శ్రీమతి మరియు కుటుంబసభ్యుల సహకారంతో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణం మరియు నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం పైతర గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి, రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి, మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్ గౌడ్, నర్సాపూర్ ఆర్టీవో రామకృష్ణ,మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, మెదక్ రూరల్ సీఐ జార్జ్, కొల్చారం ఎమ్మార్వో శ్రీనివాస్ చారి,కొల్చారం ఎస్ఐ మోహినోద్దీన్,నర్సాపూర్ నియోజకవర్గ మరియు మండల



అన్ని పార్టీల ముఖ్య నాయకులు పైతర గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి యాబన్నగారి రవితేజ రెడ్డి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు,పైతర గ్రామ సర్పంచ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## పైతర లో కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్

కొల్చారం (ప్రజాజ్యోతి) 03 :
కొల్చారం మండలం పైతర గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణం మరియు నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో అతిధులుగా పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పైతర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నల్ల పోచమ్మను దర్శించుకున్న తీన్మార్ మల్లన్న

**ఆలయంలో ప్రత్యేక పూజలు**

**ముడుపులు కట్టి-మొక్కులు చెల్లించుకుని బోనమెత్తిన మహిళలు విందు వినోదాలతో బంధువులు**

**శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 3**

రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న ( నవీన్ కుమార్) ఆదివారం మండల పరిధిలోని తునికి నల్ల పోచమ్మ దర్శించుకున్నారు ఆలయ ఈవో రంగారావు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ తరపున తీన్మార్ మల్లన్న శాలువాలతో సత్కరించారు కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు. భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి



అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు, తీన్మార్ మల్లన్న అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లచ్చిరెడ్డిగూడెంలో కంచుకండ్ల లచ్చయ్య కుటుంబానికి అండగా కాంగ్రెస్ నేతలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 03:**

శివ్వంపేట మండలం లచ్చిరెడ్డిగూడెం గ్రామంలో కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం మృతి చెందిన కంచుకండ్ల లచ్చయ్య దశదినకర్మ కార్యక్రమానికి శ్రీ ఆలేటి ఉమాదేవి,శ్రీనివాస్ రెడ్డి దంపతులు కిరాణా సామాగ్రి, వంట సామాగ్రిని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,ఉపసర్పంచ్ మాణిక్య రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,నర్సయ్య,జైపాల్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.



# రుచి వెనక రోగం.. పట్టించుకోని యంత్రాంగం

**మున్సిపాలిటీ ముందే మురికి విందు...!**

**నిబంధనలకు తూట్లు.. ప్రాణాలకు ముప్పు**

**నర్సాపూర్, మే 03 (ప్రజాజ్యోతి)**

చూడగానే ఊరించే రంగులు.. నోరూరించే రుచులు.. కానీ ఆ రుచి వెనుక రోగాల ముప్పు పొంచి ఉందన్న నిజాన్ని నర్సాపూర్ పట్టణ ప్రజలు విస్మరిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్ పరిసరాల్లో వెలుస్తున్న చిరు వ్యాపార కేంద్రాల్లో పారిశుధ్యం పడకేసింది. నిబంధనలు పాటించాల్సిన వ్యాపారులు కాసుల వేటలో పడి సామాన్యుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.




## అధికారుల అంద వైఖరి!

అధికారుల నిర్లక్ష్యం ఎంతలా ఉందంటే.. ఏకంగా మున్సిపల్ కార్యాలయం ముందే నిబంధనలు గాలికి ఎగురుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కార్యాలయం ముంగిట ఉన్న చాట్ బండార్ వద్ద పరిస్థితి దారుణంగా ఉంది. నిర్వాహకులు పాన్ మసాలాలు నములుతూ, కనీసం చేతులు కూడా కడుక్కోకుండానే అదే చేతులతో వినియోగదారులకు వడ్డించడం ఆదివారం కలకలం రేపింది. మున్సిపల్ అధికారులు ప్రతిరోజూ ఇదే దారిలో వెళ్తున్నా, తమ కళ్లెదుటే ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నా 'కళ్లున్నా చూడని' ధోరణిలో వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## నిబంధనలు బేఖాతరు..

ఆహార భద్రతా ప్రమాణాల ప్రకారం విక్రయదారులు పాటించాల్సిన కనీస జాగ్రత్తలు ఇక్కడ ఎక్కడా కానరావడం లేదు. పానీపూరి, చాట్ మసాలా వంటి పదార్థాలను వడ్డించేటప్పుడు గ్లౌజులు ధరించడం తప్పనిసరి. కానీ ఇక్కడ నిర్వాహకులు పాన్ మసాలా నములుతూ అపరిశుభ్ర చేతులతోనే వడ్డిస్తున్నారు. లస్సీలు, పానీపూరి తయారీలో వాడుతున్న నీరు ఎంతవరకు సురక్షితమో ఎవరికీ తెలియదు. చెరుకు రసం బండ్ల వద్ద కూడా ఇదే పరిస్థితి. రోడ్ల పక్కన వాహనాల నుంచి వచ్చే దుమ్ము పడుతున్నా, ఈగలు వాలుతున్నా అవే పదార్థాలను ప్రజలకు విక్రయిస్తున్నారు.

## అధికారుల 'చిరు' నిర్లక్ష్యం!

వీరు చిరు వ్యాపారులు కదా అనే ఉదాసీనత మున్సిపల్ అధికారుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. పట్టణంలో ఇన్ని ఆహార కేంద్రాలు నడుస్తున్నా, కనీసం ఒక్కసారి కూడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి అపరిశుభ్రం మరియు నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మున్సిపల్ కార్యాలయం ముందే పారిశుధ్యం గల్లంతైతే, ఇక పట్టణమంతా ఎలా ఉంటుందో అధికారులకే తెలియాలి.

## కళ్యాణ మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



టేక్మాల్ (ప్రజాజ్యోతి)మే03:

మండల పరిధిలో బొడ్మట్ పల్లిలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే కు ఆలయ కమిటీ చైర్మన్ చైర్మన్ ఉప్పు బస్వరాజ్, వైస్ చైర్మన్ ఘటంగారి ఈశ్వరప్ప ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల సమక్షంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అప్సర్ జన్మదిన వేడుకలు



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 03:**

మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అప్సర్ జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్న డాక్టర్ అప్సర్ సేవలను నాయకులు కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేసే నాయకత్వం మరింత బలపడాలని నాయకులు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాగ్యరాజ్, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, విశ్వం, రమేష్, రాము తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## శివ్వంపేట మండల కేంద్రంలో దారుణం

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 03:**






శివతేజ అనే 10 సంవత్సరాల చిన్నారి బాలుడు ఆడుకుంటుండగా నైన్ ఓల్స్ హెచ్ డబ్ల్యు బ్యాటరీ పేలి చేతివేళ్లు తెలియపడ్డాయి ఈ ఘటనతో ఒక్కసారి ఆ కుటుంబీకులు ఆందోళన చెందారు వెంటనే బాలుని హైదరాబాదులోని ఆసుపత్రికి తరలించారు శివ్వంపేట మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది ఘటనతో ఒక్కసారిగా కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అమ్ముకున్నాయి 10 సంవత్సరాల చిన్నారి శివతేజ ఆడుకుంటుండగా ఈ బ్యాటరీ పేలినట్లు స్థానికులు తెలిపారు ఘటనతో ఒక్కసారిగా చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం అయింది సమ్మర్ హాలిడేస్ సందర్భంగా పిల్లలు బయట ఆడుకుంటున్న సమయంలో చేతిలోని బ్యాటరీ పేలినట్లు స్థానికులు తెలిపారు, దానితో మండల వ్యాప్తంగా తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి,